జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 17 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 77 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

## ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ప్రాణవాయువును అందించే చెట్లు మానవాళి మనుగడకు ఎంతో అవసరం..

పర్వేద సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్..

## వరదలకు చెక్.. కౌకూర్‌లో రూ.9.18 కోట్ల డ్రైనేజీ పనులు!

**అల్వాల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కౌకూర్‌ను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భారీ స్థాయిలో డ్రైనేజీ అభివృద్ధి పనులకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు కౌకూర్ కింది బస్తీ ప్రాంతాన్ని సందర్శించి, త్వరలో ప్రారంభం కానున్న బాక్స్ డ్రైన్ పనుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కౌకూర్ పరిధిలోని కాలనీల్లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వరద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ. 9.18 కోట్ల విలువైన డ్రైనేజీ పనులకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రస్తుతం చేపట్టనున్న పనుల్లో కింది బస్తీ బాక్స్ డ్రైన్‌కు రూ. 2.50 కోట్లు, ప్రియదర్శిని ఎన్‌క్లేవ్‌లోని ఇప్పటికే ఉన్న నాలా నుంచి వెన్‌రాగ్ వరకు



## వరద నివారణ భూగర్భ జలాల రీచార్జ్‌కు ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై సీఎంసీ దృష్టి



సైబరాబాద్ వరద నివారణ, భూగర్భ జలాల రీచార్జ్‌కు సంబంధించిన అంశాలపై కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమక్షంలో డా. భీమప్రాజా, శక్తివేల్తో సమావేశం ప్రజెంటేషన్ నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 637.19 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో సీఎంసీ పరిధిలోని 56 ప్రాంతాల్లో సుమారు 1--2 గంటల పాటు నీటిముంపు/వాటర్‌లాగింగ్ ఏర్పడినట్లు గుర్తించారు.

## ఉప్పల్, నాచారం సర్కిళ్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



ఉప్పల్, నాచారం సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, పారిశుధ్య ప్రజా సౌకర్యాల పనులను మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్, డీఈఈ (మెయింటెనెన్స్), డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఏఈలు, టౌన్ ప్లానింగ్, అర్బన్ బయోడైవర్సిటీ ( యూ బి డి ), రామ్‌కీ, ఈపీటీఆర్ఐ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. చెట్ల కొమ్మల తొలగింపు పనులపై ప్రత్యేక దృష్టి, తనిఖీలో భాగంగా వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ట్రీ ప్రూనింగ్ బకెట్ లాడర్ ఆపరేషన్లను కమిషనర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వినియోగం, బకెట్ లాడర్ వాహనాల అందుబాటు, పరికరాల వినియోగం, చేపడుతున్న కొమ్మల తొలగింపు పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి



జిహెచ్ఎంసి 53.56 డివిజన్ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన తిరంగా ర్యాలీ

భారీ త్రివర్ణ పతాకంతో జాతీయ రహదారిపై కదం తొక్కిన విద్యార్థులు, బీజేపీ శ్రేణులు



# అధికారికంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి

## సప్తసంకల్పాలు అమలు చేయాలి

### మండల రెవెన్యూ అధికారి ఫుల్ సింగ్ కు వినతి పత్రం ఇచ్చిన మార్నేని ఫణిందర్



**ఉప్పల్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** తెలంగాణ విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు శాశ్వతంగా గుర్తుండేలా చేయడంతో పాటు, సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆధ్వర్యం లో ఈరోజు ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ విమోచన చరిత్ర కు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, చరిత్రను శాశ్వతంగా భద్రపరిచేందుకు "తెలంగాణ సప్త సంకల్పాలు"అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు.వినతిపత్రంలోని ప్రధాన డిమాండ్లు:

సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలి.హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహాన్ని "స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్" గా ఏర్పాటు చేయాలి.తెలంగాణ విమోచన చరిత్రను ప్రతిబింబించేలా విమోచన మ్యూజియంలు, స్మృతి కేంద్రాలు, అమరవీరుల స్మారక స్థూపాలు ఏర్పాటు చేయాలి.

తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా పొందుపరచాలి.విమోచన ఉద్యమానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను అనుసంధానిస్తూ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలి.తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు విమోచన చరిత్రకు సముచిత గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ దిశగా తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయాలని బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ షామీర్పేట్ ధర్మారెడ్డి, సీనియర్ నాయకులు బలవంత చారి,



బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, కోశాధికారి దువ్వల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరదలకు చెక్.. కౌకూర్‌లో రూ.9.18 కోట్ల డ్రైనేజీ పనులు!

**అల్వాల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కౌకూర్‌ను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భారీ స్థాయిలో డ్రైనేజీ అభివృద్ధి పనులకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు కౌకూర్ కింది బస్తీ ప్రాంతాన్ని సందర్శించి, త్వరలో ప్రారంభం కానున్న బాక్స్ డ్రైన్ పనుల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కౌకూర్ పరిధిలోని కాలనీల్లో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వరద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.9.18 కోట్ల విలువైన డ్రైనేజీ పనులకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు.ప్రస్తుతం చేపట్టనున్న పనుల్లో కింది బస్తీ బాక్స్ డ్రైన్‌కు రూ.2.50 కోట్లు, ప్రియదర్శిని ఎన్‌క్లేవ్‌లోని ఇప్పటికే ఉన్న నాలా నుంచి వెన్‌రాగ్ వరకు రూ.4.30 కోట్లు, వెన్‌రాగ్ ఎన్‌క్లేవ్ నుంచి ఓం శ్రీ గ్రాండ్ వరకు రూ.2.38 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.గత ఏడాది కౌకూర్‌లోని డ్రైనేజీ సమస్యలను స్థానిక ప్రజలతో కలిసి మైనంపల్లి హనుమంత్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి పనులకు అవసరమైన సహకారం అందించారని మల్లికార్జున్ పేర్కొన్నారు.అదేవిధంగా విల్లా ఆర్కిడ్స్, జనప్రియ, ప్రశాంత్ విహార్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ.20 కోట్లకు పైగా విలువైన డ్రైనేజీ పనులు ప్రస్తుతం బడ్జెట్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వరద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి భారీ అభివృద్ధి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్న మైనంపల్లి హనుమంత్ రావు కృషి అభినందనీయమని మల్లికార్జున్ పేర్కొన్నారు. అనంతరం మైనంపల్లి హనుమంత్ రావు కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని సందర్శించారు. మోడల్ మార్కెట్‌ను ప్రజా ప్రయోజనాల కోసం కాపాడేందుకు ఆయన అందించిన సహకారానికి కౌకూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జితేంద్రనాథ్, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిపాల్ రెడ్డి, చిత్ర గోకుల్, బొడ్డి



శ్రీనివాస్ యాదవ్, గోకుల్, అల్లి మల్లేష్, పండు, వేణు గౌడ్, సత్తి రెడ్డి, నరేందర్ రెడ్డి, శివరాజ్, శ్రవణ్, ఆసిఫుల్ల ఖాన్, సయ్యద్ అస్లాం, మహేష్ యాదవ్, కిరణ్, అనురాధ, పుష్ప, వాణి తదితరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గానికి తుంగతుర్తి రవి శుభాకాంక్షలు

**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించిన జిల్లా డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు యాసారం మహేష్, పాషం రాజు, యాసారం నాగేష్, ప్రధాన కార్యదర్శులు బోడిగే కృష్ణ గౌడ్, ముదిగొండ రమేష్, సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి, కార్యదర్శులు రమణ రెడ్డి, కాటేపాక కుమార్, సింగం లక్ష్మణ్, అధికార ప్రతినిధి కె. వెంకటేష్ గౌడ్, కోశాధికారి దుబ్బాక శ్రావణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు దేవ్‌సింగ్ నాయక్, మహేశ్వరప్ప, విట్టల్, అడాల అమర్ నాథ్ , సతీష్, ఎస్. సుధాకర్ లకు తుంగతుర్తి రవి శుభాకాంక్షలు తెలిపారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ మరియు మాజీ కార్పొరేటర్లు,మహిళా అధ్యక్షురాలు దుర్గా, మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్‌బార్‌పల్లిలో చెట్టుకు ఉరివేసుకుని యువకుడి మృతి

**మొయినాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని ఎత్‌బార్‌పల్లి గ్రామంలో ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన బుధవారం వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడికి ఎత్‌బార్‌పల్లి గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. కొంతకాలంగా అస్సాం రాష్ట్రానికి చెందిన పలువురు ఉపాధి నిమిత్తం గ్రామానికి వచ్చి, సదరు వ్యవసాయ భూమిలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. బుధవారం ఉదయం సుమారు 4:30 గంటల సమయంలో అదే భూమిలో పనిచేస్తున్న బికాష్ దాస్ ఫోన్ ద్వారా ఫిర్యాదుదారుడికి సమాచారం అందించాడు. జోమర్‌మూర్, నాగావ్ జిల్లా, అస్సాం రాష్ట్రానికి చెందిన బిశాల్ దాస్ (18) వ్యవసాయ భూమిలోని చెట్టుకు తాడుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపాడు. సమాచారం అందుకున్న వెంటనే ఫిర్యాదుదారుడు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా బిశాల్ దాస్ మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. అయితే యువకుడి మృతికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలు లేదా ఇతర కారణాలతో ఈ ఘటన జరిగి ఉండవచ్చని ఫిర్యాదుదారుడు అనుమానం వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఘటనపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తులో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు,



# గణేష్ ఉత్సవాలు సురక్షితంగా నిర్వహించాలి



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 16.(ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లిలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో "సహచరి--గణేష్ సురక్ష సంకల్ప్--2026" కార్యక్రమం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాన్ని సురక్షితంగా నిర్వహించడం అందరి బాధ్యత అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళా భద్రత, ట్రాఫిక్, ఆహార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 100 మందికి పైగా పాల్గొన్నారు.క్విజ్‌లో విజేతలకు మెడల్స్ అందజేశారు.అనంతరం అవగాహన పుస్తకాలను పంపిణీ చేశారు. సీఐ తిరుపతిరాజు, డీఐ కోటేశ్వరరావు, ఈగల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ఐలు వేణుగోపాల్, శ్రీవర్ధన్, కిరణ్ కుమార్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ ప్రముఖులకు సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం హైకోర్టు ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించారు. న్యాయం, బాధితుల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ ఎస్.ఎల్.శ్రీనివాసులు గౌడ్, పబ్లిక్ ప్లీడర్ సి.ఎస్.సుమన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.విజయకుమారిలను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సిహెచ్.సాంసంగ్ బాబు, మహమ్మద్ అక్తర్ షరీఫ్, సి.వి.నరసింహుడు, సంస్థ కోఆర్డినేటర్ జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలోనే గిరిజనులకు స్వర్ణయుగం

**నేడు ప్రతి గిరిజన తండాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలి**

**తలకొండపల్లి మండల బిఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు కోర్ర కృష్ణ నాయక్ పిలుపు**



**తలకొండపల్లి సెప్టెంబర్ 16 (ప్రజాజోతి):** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలోనే గిరిజనులకు స్వర్ణయుగం నడిచిందని తలకొండపల్లి మండల బిఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు కోర్ర కృష్ణ నాయక్ అన్నారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో తండాలు గ్రామపంచాయతీలలో కలిసి ఉండేవని,కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పాలన కల్పించారని తెలిపారు.గిరిజన బిడ్డల చదువు కోసం గురుకుల పాఠశాలలు,డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారని,గిరిజన రైతులకు రైతుబంధు,రైతుబీమా,ఉచిత కరెంటు వంటి పథకాలు అందించారని పేర్కొన్నారు.గిరిజనులకు 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10శాతానికి పెంచి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు.గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గిరిజనులను పట్టించుకోవడం లేదని,సంక్షేమ పథకాలు నిలిపివేశారని విమర్శించారు.కెసిఆర్ చేసిన సేవలను గిరిజన సమాజం ఎప్పటికీ మర్చిపోదని,నేడు ప్రతి తండాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన సేవలను కొనియాడాలని పిలుపునిచ్చారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో మోడల్ మార్కెట్‌లో తనిఖీ మాజీ కార్పొరేటర్ ముద్దం

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా మోడల్ మార్కెట్ ప్రాంతంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ బుధవారం పర్యటించి ఓటర్ల వివరాల పరిశీలన, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# నవాంద్గి సొసైటీ అభివృద్ధికి బ్యాంకు మేనేజర్ అడ్డంకులు

**రూ.80 లక్షల లాభాల్లో ఉన్నాం.. గోల్డ్ లోన్లు, ఎరువుల విక్రయాలకు ఆటంకాలు**

**సమస్యలు పరిష్కరించకపోతే బ్యాంకు ఎదుట ధర్నా: చైర్మన్ వెంకట్రాంరెడ్డి**



**బషీరాబాద్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నవాంద్గి సొసైటీ కార్యాలయంలో బుధవారం సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సుమారు రూ.80 లక్షల లాభాలతో అభివృద్ధి దిశగా కొనసాగుతోందని తెలిపారు. పాలకవర్గ సభ్యుల సహకారంతోనే సొసైటీ ఈ స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. యాలాల్ మండలం లక్ష్మీనారాయణపూర్ బ్యాంకు మేనేజర్ నుంచి సొసైటీ కార్యకలాపాలకు పలు ఇబ్బందులుఎదురవుతున్నాయని చైర్మన్ ఆరోపించారు. సొసైటీలో గోల్డ్ లోన్లు ఇవ్వకుండా, ఎరువుల విక్రయాలకు అనుమతులు లేకుండా చేయడం, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో ఆటంకాలు కల్పించడం, పంట రుణాల విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.గోల్డ్ లోన్లు నవాంద్గి సొసైటీలో కాకుండా లక్ష్మీనారాయణపూర్ బ్యాంకు ద్వారా పొందేలా పరిస్థితులు ఏర్పడుతున్నాయని చైర్మన్ ఆరోపించారు. దీని వల్ల రైతులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. సొసైటీ కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు.సొసైటీ అభివృద్ధికి ఆటంకాలు కొనసాగితే పాలకవర్గం, మండల రైతులతో కలిసి లక్ష్మీనారాయణపూర్ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహిస్తామని వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటయ్య, సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, అశోక్ గౌతం, రంగారెడ్డి, గోపాల్, హనుమంత్ రెడ్డి, పాపమ్మ, సొసైటీ సిబ్బంది రాజశేఖర్, బందెప్ప, ఫారుక్, తుకారం, నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌నగర్‌లో సీవరేజ్ ఓవర్‌ఫ్లోపై పరిశీలన

**శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి**



**అల్వాల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని రామ్‌నగర్‌లో తరచూ తలెత్తుతున్న సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి డీజీఎం వెంకటేష్, మేనేజర్ రమేష్ తదితర అధికారులతో కలిసి సమస్య తీవ్రతను పరిశీలించి, స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు. రామ్‌నగర్‌లో మురుగునీటి ఓవర్‌ఫ్లో సమస్య తరచూ పునరావృత మవుతుండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలిక చర్యలతో సమస్యను పరిష్కరించడం కాకుండా, సీవరేజ్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా మురుగునీటి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా అవసరమైన శాశ్వత పనులు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ పరిశీలనలో జార్జ్, అరుణ్, ప్రశాంత్, మహేష్, రామకృష్ణ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బోడిగే కృష్ణా గౌడ్



**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :** మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకుడు బొడిగె కృష్ణ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బొడిగె కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.మేడిపల్లి డివిజన్‌లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించడం, యువతను మరియు మహిళలను కాంగ్రెస్ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని రానున్న రోజుల్లో పార్టీ విజయానికి తనవంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు.బొడిగె కృష్ణ గౌడ్ నియామకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు పార్టీ కార్యకలాపాల్లో ఉన్న అనుభవం డివిజన్ స్థాయిలో కాంగ్రెస్‌కు మరింత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని బొడిగె కృష్ణ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

# నార్సింగి సర్కిల్ కార్యాలయం నార్సింగి లోనే కొనసాగించాలి

**సర్కిల్ కార్యాలయాన్ని తరలిస్తే ఆందోళన తప్పదు**

**నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** నార్సింగి సర్కిల్ కార్యాలయం నార్సింగి లోనే కొనసాగించాలని నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నార్సింగి మున్సిపల్ కార్యాలయం తరలింపుపై బిఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.నార్సింగిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయాన్ని మణికొండకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ కార్యాలయం నార్సింగ్‌లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని మణికొండకు తరలిస్తే నార్సింగ్ పరిధిలోని జొన్నవాడ, మిర్జాగూడ, గండిపేట్, నాగులపల్లి, ఖానాపూర్, కోకాపేట్ తదితర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ప్రస్తుతం నార్సింగ్‌లో కార్యాలయం ఉండటం వల్ల ఆయా ప్రాంతాల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటుందని, కార్యాలయాన్ని మణికొండకు తరలిస్తే దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ప్రయాణ భారం పెరుగుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయం తరలింపు నిర్ణయాన్ని అధికారులు పునరాలోచించాలని ఆయన కోరారు. కార్యాలయాన్ని నార్సింగ్ నుంచి తరలించే ప్రయత్నాలు కొనసాగితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# పేదరికాన్ని జయించి ఎంబిబిఎస్ సీటు సాధించిన దళిత విద్యార్థికి ఘన సన్మానం

**తలకొండపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచిన జంగారెడ్డిపల్లి దళిత విద్యార్థి పబ్బతి శివను సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పబ్బతి లక్ష్మమ్మ,చెన్నయ్య దంపతులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.తండ్రికి పక్షవాతం వచ్చి 5 సంవత్సరాలు అవుతున్నా పిల్లల చదువు విషయంలో రాజీ పడకుండా తమ పెద్ద కుమారుడు విజయ్ తన చదువును మధ్యలోనే ఆపేసి పెట్రోల్ బంకులో పని చేస్తూ తమ్ముడు శివను చదివించాడు.కష్టాన్ని జయించి శివ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో తన కష్టం ఫలించిందని అన్న విజయ్,కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామానికి గర్వకారణంగా నిలిచిన శివకు అండగా ఉంటామని,అతని చదువుకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ పసుల మల్లేష్,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ తెలిపారు.గతంలో శివ తండ్రికి పక్షవాతం వస్తే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల,వార్డు సభ్యులు పావని,రజిత,లక్ష్మమ్మ,శేఖర్ గౌడ్,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,గ్రామ నాయకులు తిరుపతి,మాజీ సర్పంచ్ జంగయ్య,సుధాకర్,మధు,రమేష్ బాబు,జయపాల్ రెడ్డి,చంద్రారెడ్డి,బీఆర్ఎస్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివను అభినందించారు.



# కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకు వినతి

**తలకొండపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఎమ్మార్వోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెన్నంపల్లి, ఇస్రాయిపల్లి గ్రామాలకు చెందిన ఓటర్లు వెంకటాపూర్ లోని 44వ పోలింగ్ కేంద్రంలో ఉన్నారని,అలాగే వెల్జాల్ పంచాయతీకి చెందిన మరికొందరు ఓటర్లు మదాయిపల్లి 47వ పోలింగ్ కేంద్రంలో ఉన్నారని,దీంతో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.వేరే గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వెల్జాల్ ఓటర్లందరినీ ఒకేచోటకు తీసుకువచ్చి వెల్జాల్ గ్రామంలో కొత్తగా ఇంకో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ మేరకు ఎమ్మార్వో కే.రమేష్ కుమార్,ఆర్ఐ శ్రవణ్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మివిజయ్ కుమార్,గ్రామ నాయకులు ఎం.ఏ. అజీజ్,సి.హెచ్. విష్ణువర్ధన్ యాదవ్, వానరాశి వెంకటేష్, సుభాన్,వి. శేఖర్,మస్క. వెంకటయ్య,పి. సుల్తాన్, ఎల్.రమేష్, వి.బాలరాజ్,బి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ ఇంటాక్ చాప్టర్ కన్వీనర్‌గా సముద్రాల ధనంజయ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) : నల్గొండ ఇంటాక్ చాప్టర్ కన్వీనర్‌గా లయన్ సముద్రాల ధనంజయ్యను ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్(ఇంటాక్) నియమించింది. న్యూఢిల్లీలోని ఇంటాక్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ అశోక్ సింగ్ ఠాకూర్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ రవీంద్ర సింగ్, ఐఏఎస్(రిటైర్డ్), నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రొ.ఇంజనీర్ వేదకుమార్ మణికొండ, నీల్ కమల్ మహేశ్వరి, చాప్టర్స్ డివిజన్ డైరెక్టర్ కెప్టెన్ శుక్లా, ఎగ్జిక్యూటివ్ కమిటీ, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు జనాబ్ సజ్జాద్ షాహిద్, తెలంగాణ స్టేట్ చాప్టర్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు. నల్గొండ జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, కోటలు, బౌద్ధ-పురావస్తు అవశేషాలు, శాసనాలు, జలవనరులు, జానపద సంప్రదాయాలు, హస్తకళలు, ప్రదర్శన కళలతో పాటు సాకార, అమూర్త వారసత్వ సంపద పరిరక్షణ, డాక్యుమెంటేషన్, ప్రచారం కోసం చాప్టర్ పనిచేస్తుందని ధనంజయ్య తెలిపారు. స్థానిక సమాజాలు, విద్యాసంస్థలు, యువత భాగస్వామ్యంతో వారసత్వ పరిరక్షణను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



# అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు మార్కెట్ సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, యువత పాల్గొన్నారు.

# నెట్‌జీరో లక్ష్యానికి ఇంధన సామర్థ్యమే కీలకం




**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** నెట్‌జీరో ఆర్థిక వ్యవస్థ సాధనలో ఇంధన సామర్థ్యం, స్వచ్ఛ సాంకేతికతలు, ఏఐ ఆధారిత నిర్ణయాలు కీలకమని సీఐఐ 25వ ఇంధన సామర్థ్య సదస్సు–2026లో వక్తలు పేర్కొన్నారని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో ప్రారంభమైన ఈ సదస్సుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వ వ్యూహమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ చైర్మన్ తేజ్‌ప్రీత్ సింగ్ చోప్రా, పవర్ ప్లాంట్ సమ్మిట్ చైర్మన్ అజయ్ శర్మ, పేపర్‌టెక్ చైర్మన్ గణేష్ భట్టి, సీఐఐ తెలంగాణ చైర్మన్ గౌతమ్ రెడ్డి, సీఐఐ ఏపీ మాజీ చైర్మన్ వై.హరీష్ చంద్ర ప్రసాద్, సీఐఐ ఐజీబీసీ జాతీయ చైర్మన్ సి.శేఖర్ రెడ్డి, సీఐఐ గ్రీన్ బిజినెస్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి, సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.కిరణ్ అనంత్ తదితరులు పాల్గొన్నారు. అదే వేదికపై 22వ పవర్ ప్లాంట్ సదస్సు, 20వ పేపర్‌టెక్–26 కూడా నిర్వహించారు. మూడు ప్రచురణలను విడుదల చేయగా, 15కు పైగా రంగాలకు చెందిన 263 పరిశ్రమలు జాతీయ ఇంధన నిర్వహణ శ్రేష్ఠతా పురస్కారాల్లో పాల్గొన్నాయి. 1,600 మందికి పైగా ప్రతినిధులు, 60 మందికి పైగా వక్తలు, 75కు పైగా సాంకేతిక పరిష్కారాలతో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు.

# కోరింతకుంట తండాలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**తలకొండపల్లి సెప్టెంబర్ 16 (ప్రజాజోతి):** తలకొండపల్లి మండలంలోని కోరింతకుంట తండా గ్రామపంచాయతీలో ఈరోజు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ కార్డుల వల్ల పారదర్శకంగా రేషన్ బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందుతాయని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడావత్ సరోజ రవీందర్,ఉప సర్పంచ్ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ రవి,గ్రామ కార్యదర్శి శివప్రసాద్,వార్డు మెంబర్లు బీమా, బాలు, స్వాతి,శక్రు నాయక్,వినోద్ కుమార్,శోభ ,వసంత, చిన్ని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో ఘనంగా అన్నదానం



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు సీతారాంపురంలోని శివపంచాయతన హనుమాన్ ఆలయంలో విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం భక్తుడు మాల్యాద్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సాయిబాబా యాదవ్, విజయ్ రాజ్, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, సంగీత, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

**ప్రాణవాయువును అందించే చెట్లు మానవాళి మనుగడకు ఎంతో అవసరం..**

**పర్వేద సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్..**





**శంకర్ పల్లి: సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి)** ప్రాణవాయువును అందించే చెట్లు, మొక్కలు మానవాళి జీవన మనుగడకు ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్వేద గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం శంకర్‌పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో రాముని గుడి, పోచమ్మ గుడి వద్ద దైవవృక్షాలు, పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ ప్రోత్సాహంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రకృతిని పరిరక్షించాలనే సంకల్పంతో గ్రామాల్లోని ఆలయాల వద్ద మొక్కలు నాటుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే గుబ్బడి, పత్తేపురం, ఎల్లకొండ గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించి, తాజాగా పర్వేద గ్రామంలో కూడా ఆలయాల వద్ద దైవవృక్షాలు, పూల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ ప్రజలను మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు నరేశ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సర్పంచ్ సురేందర్ గౌడ్ మానవతా దృక్పథంతో సేవలు అందిస్తున్నారని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించి స్వయంగా పాల్గొన్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్వర్గీయ సుగుణ జ్ఞాపకార్థం ఆమె భర్త కందివనం నర్సింహారెడ్డి మొక్కలు సమకూర్చడంలో సహకరించి, సేవా ఫౌండేషన్ శ్రేయోభిలాషిగా పాల్గొన్నందుకు నరేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, రైతులు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతినగర్‌లో భక్తిశ్రద్ధలతో రెండో రోజు గణేష్ పూజ...ఎస్ఐ దేవేందర్‌కు ఘన సన్మానం



**అల్వాల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో లంబోదర సేన ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గణేష్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, నిర్వహించారు. సాయంత్రం 8 గంటల నుంచి 9:30 గంటల వరకు జరిగిన పూజా కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ ఎస్ఐ దేవేందర్ హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజం పట్ల అంకితభావంతో, నిస్వార్థ సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎస్ఐ దేవేందర్‌ను లంబోదర సేన సభ్యులు ఘనంగా సన్మానించారు.ప్రజల పట్ల ఆయన చూపుతున్న సేవా దృక్పథం, సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న కృషిని లంబోదర సేన సభ్యులు అభినందించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జి. హరి ప్రకాష్, మల్లారెడ్డి, బొమ్మరాజు, ఉదయ్ కుమార్, వివేకానంద, రిత్విక్, దేవదత్, సాయి తేజ, సునీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బండారు రవీందర్

**నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బండారు రవీందర్ నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బండారు రవీందర్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా బండారు రవీందర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బండారు రవీందర్‌కు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కొత్త బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి బండారు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మార్గదర్శకత్వంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలి

**ఆర్టీసీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి విలీన ప్రక్రియను ప్రారంభించాలి**

**టీజీఎస్ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి కృష్ణ, డిపో కార్యదర్శి మధు**

**ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు ఆందోళన**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి కృష్ణ,రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపో ముందు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం డిపో కార్యదర్శి మధు అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి ఎస్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ,మధు మాట్లాడుతూ కార్మికులపై పెంచిన పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న అన్ని సర్వీసు రూట్స్ శాస్త్రీయంగా సర్వే చేసి సరియైన రన్నింగ్ టైమును ఇవ్వాలని కోరినారు. పెంచిన పనిభారాల తగ్గింపు లక్ష్యంగా డిపో రీజియన్ స్థాయిలోని కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన పిదపనే సర్వీసులలో మార్పు చేస్తామని, ఈడి కమిటీ చర్చలలో అంగీకరించారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా యాజమాన్యం వ్యవహరిస్తున్నదని అన్నారు. కార్మిక సంఘాలతో ఎటువంటి చర్చలు జరపకుండానే కనీసం సంప్రదింపులు లేకుండా అనేక డ్యూటీలలో మార్పులు చేసి కార్మికులపై పని భారం పెంచుతున్నారని అన్నారు. ఆర్టీసీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి విలీన ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈడీ కమిటీ అంగీకరించిన అంశాలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరినారు ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఎం కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో నాయకులు ఎం సూర్యా నాయక్, మరియు జనార్దన్, లాలు, శ్రీనివాస్, మోహన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా**

**డివిజన్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ రమేష్**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మేడిపల్లి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో పని చేస్తానని మేడిపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముదిగొండ రమేష్ తెలిపారు ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ల సమక్షంలో నియామకం పత్రం అందుకున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు ఒని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# నకిలీ కరెన్సీ గంజాయి స్వాధీనం, ఒక వ్యక్తి అరెస్ట్

**ఉప్పల్,సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి:** మల్కాజ్‌గిరి పరిధిలో నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేసేందుకు ప్రయత్నించిన కేసులో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ. 2,50,000/- విలువైన నకిలీ కరెన్సీ నోట్లు సుమారు 10 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుదారు మోను సింగ్ తండ్రి,రాంబాబు సింగ్ , వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి బేరింగ్ వర్క్ ఇంటి నంబరు 27-30, మొదటి అంతస్తు , పాత దర్గా నేరేడుమెట్ దగ్గర సఫైల్ గూడా మల్కాజిగిరి తెలిపిన వివరాల ప్రకారం, తన స్నేహితుడు పృధ్వికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఒక వ్యక్తి పరిచయం అయ్యాడని, రూ. 25,000/- ఇస్తే దానికి బదులుగా రూ. 2,50,000/- ఇస్తానని ఆ వ్యక్తి చెప్పినట్లు పృధ్వి తనకు తెలిపాడు.ఆ వ్యక్తి వ్యవహారం పై అనుమానం వచ్చిన ఫిర్యాదుదారు, తన స్నేహితులతో కలిసి అతడిని పట్టుకునేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రణాళికలో భాగంగా 15.09.2026 రాత్రి సుమారు 7.00 గంటలకు, ఫిర్యాదుదారు తన మొబైల్ నంబర్ 7013589187 నుండి అనుమానితుడి మొబైల్ నంబర్ 9490199370కు వాట్సాప్ ద్వారా సంప్రదించి, డబ్బులు తీసుకొని ఎక్కడికి రావాలని అడిగారు. అనుమానితుడు డబ్బులు చూపించమని కోరడంతో, ఫిర్యాదుదారు డబ్బుల ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించారు.మొదట ఉప్పల్ మెట్రో పిల్లర్ నంబర్ 871 వద్దకు రావాలని అనుమానితుడు చెప్పడంతో ఫిర్యాదుదారు అతని స్నేహితులు అక్కడికి వెళ్లారు. అయితే, అనుమానితుడు అక్కడికి రాకపోవడంతో, సుమారు గంట తరువాత మెట్రో పిల్లర్ నంబర్ 906 వద్దకు రావాలని సూచించాడు. దీంతో ఫిర్యాదుదారు అతని స్నేహితులు పిల్లర్ నంబర్ 906 వద్ద వేచి ఉండగా, రాత్రి సుమారు 8.30 గంటలకు ఇద్దరు వ్యక్తులు ఆక్టివా స్కూటర్‌పై అక్కడికి వచ్చారు. వెనుక కూర్చున్న వ్యక్తి డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారును కోరగా, ఫిర్యాదుదారు అతనికి డబ్బులు ఇస్తున్న సమయంలో అతని చేయి పట్టుకుని ఆక్టివా నుండి కిందకు లాగారు. అదే సమయంలో స్కూటర్ నడుపుతున్న వ్యక్తి ఆక్టివాతో అక్కడి నుండి పరారయ్యాడు. పట్టుబడిన వ్యక్తి వద్ద ఉన్న కవర్‌ను పరిశీలించగా రూ. 500/- విలువ కలిగిన నోట్లతో కూడిన ఐదు కట్టలు, మొత్తం రూ. 2,50,000/- విలువైన నకిలీ కరెన్సీ నోట్లు, అలాగే సుమారు 10 గ్రాముల గంజాయి ప్యాకెట్ లభించాయి.పట్టుబడిన వ్యక్తిని విచారించగా అతని పేరు మొహమ్మద్ మొహ్సిన్ తండ్రి అబ్దుల్ సలీం వయస్సు 25 సంవత్సరాలు, గుత్తి డెకరేషన్ వర్క్, రెసిడెన్స్ షహజాది మసీదు దగ్గర శంకర్ నగర్ మదిన కాలనీ మలక్పేట్ హైదరాబాద్ అని తెలిసింది. స్కూటర్‌పై పరారైన వ్యక్తి పేరు ఫెరోజ్ అని తెలిసింది. అనంతరం మొహమ్మద్ మొహ్సిన్ ను, అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న రూ. 2,50,000/- విలువైన నకిలీ కరెన్సీ నోట్లు సుమారు 10 గ్రాముల గంజాయిని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మొహమ్మద్ మొహ్సిన్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారైన ఫెరోజ్ ఆచూకీ కోసం దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి: నకిలీ కరెన్సీ, మాదకద్రవ్యాలు లేదా



అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పప్పుల అంజిరెడ్డి



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) : మేడ్చల్** మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పీర్జాదిగూడ డివిజన్‌కు చెందిన పప్పుల అంజిరెడ్డిని నియమించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా అంజిరెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

**అమరవీరులకు నివాళులు అర్పించి సిపిఐ జెండాని ఎగురవేసిన సిపిఐ నాయకులు**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించి సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాచమల్ల యాదగిరి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సిపిఐ పార్టీలో చురుకుగా పనిచేసి ప్రజల సమస్యల కొరకు రైతుల సమస్యల కొరకు పోరాటం ఎనలేనిదని అన్నారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఐలమ్మ మూడు ఎకరాల భూమిని నిజాం సర్కార్ గుండాలు దేశ ముకులు భూస్వాములుమరియు పెత్తందారులు ఐలమ్మ మూడెకరాల భూమిని పంటను ధ్వంసం చేయడంతో సిపిఐ నాయకులు రవి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముద్దు మొహిద్దిన్ ను కలిసి ఆమె సమస్యని సీపీఐ నాయకత్వానికి తెలియజేయడంతో సాకలి ఐలమ్మకు అండగా సిపిఐ జెండా పట్టి తుపాకితో నిజాం సర్కారీ తరిమికొట్టటానికి ధైర్యం ఇచ్చిన నాయకులు ఆనాడు ఐలమ్మ అడవిలో ఉండి ఈ గుండా గిరికి వ్యతిరేకంగా పోరాడిన మహా వీరవనిత కొన ఊపిరినింతవరకు సిపిఐ పార్టీకి ప్రజల కొరకు రైతంగం కొరకు రైతంగ సాయుధ పోరాటంలో ముఖ్యపాత్ర వహించిన కమ్యూనిస్టు యోధులకు జోహార్లు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది 4,000 మంది అమరులైన త్యాగం అందుకే భారతదేశంలో సిపిఐ త్యాగం పోరాటాల వల్లనే విలీనమైందని ఏ మతోన్మాదికి పార్టీలకు చెప్పుకునే అర్హత లేదన్నారు. ప్రజల రక్షణ కొరకు మహిళల రక్షణ కొరకు ఐలమ్మ లాగా అందరు పోరాడాలని వారి అడుగుజాడ నడవాలని రాచమల్ల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిపిఐ పార్టీ మండల నాయకులు గిలకరాజు, శ్రీనివాస్, దండి రవికుమార్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ జి సృజన






**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూడు జోన్ల పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించింది. బుధవారం సీఎంసీ బృందాలు 18 అనధికార నిర్మాణాలను గుర్తించగా, 17 నిర్మాణాల కూల్చివేతలు చేపట్టి, 6 నోటీసులు జారీ చేశాయి.జోన్‌ల వారీగా కూల్చివేతలు.. సెరిలింగంపల్లి జోన్: 6,కూకట్‌పల్లి జోన్: 4, కుత్బుల్లాపూర్ జోన్: 7,సైబరాబాద్‌లోని మూడు జోన్లలో క్షేత్రస్థాయిలో తనిఖీలు కొనసాగిస్తూ, గుర్తించిన అనధికార నిర్మాణాలపై నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడుతున్నారు. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తదుపరి చర్యలకు తీసుకెళ్తున్నారు.అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, గుర్తించిన ఉల్లంఘనలపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కమిషనర్,సీఎంసీ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనధికార నిర్మాణాలను అరికట్టడం, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించడం కోసం మూడు జోన్ల పరిధిలో తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ కొనసాగిస్తుంది.

# దుండిగల్ సర్కిల్ దొమ్మర పోచంపల్లి లోని అక్రమ నిర్మాణం పై సర్కిల్ అధికారుల చర్యలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ పరిధిలోని దొమ్మర పోచంపల్లి ప్లాట్ నెం. 22, సర్వేనెంబర్. 224/జు లో వాం2 పర్మిషన్ తీసుకొని వా ం4 అనధికార అంతస్తులను అధికారులు కూల్చివేతలూ చేపట్టినారు ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిఘా తీవ్రతరం దుండిగల్ సర్కిల్ పరిధిలో తక్కువ గజాలలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు చెక్ అనుమతులు ఒకలా తీసుకొని, అదనంగా అనధికారిక నిర్మాణాలు (ఉన్నాయూతో?రైజెడ్ కన్స్ట్రక్షన్స్ ) చేపడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. లిభారీ కూల్చివేతలు ఖాయం ఇలాంటి అనధికార నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటూ డిమాలిషన్లు కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ సులోచన మృతికి మైనాంపల్లి హన్మంత్ రావు సంతాపం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లిలికొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన ఈ నెల 9 వ తేదీన అకాల మరణం చెందడంతో, ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా లిమల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు కొలన్ హన్మంత్ రెడ్డి పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారుఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు పలు ప్రాంతాలలో జరగబోయే గణేశ్ ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు..

# బాలాజీ జ్యువెల్లర్స్ చోరీ కేసు ఛేదింపు...

నలుగురు నిందితుల అరెస్ట్

బంగారం, వెండి స్వాధీనం




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** చందానగర్ గౌతమి నగర్‌లోని శ్రీ బాలాజీ జ్యువెల్లర్స్‌లో తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసును చందానగర్ పోలీసులు ఛేదించారు.ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన ఛోటూ అలియాస్ యోగేష్ మండేలియా,గోలు అలియాస్ రాజేష్ మండేలియా,అతుల్ శర్మ, శ్యామ్ సుందర్ కుష్వాహ్‌లను అరెస్ట్ చేశారు.దొంగతనం జరిగిన అనంతరం సుమారు 500 సీసీ కెమెరాలను పరిశీలించిన చందానగర్ క్రైమ్, సిసిఎస్ బృందాలు నిందితులను గుర్తించాయి. నిందితులను మరో దొంగతనం కేసులో గ్వాలియర్ పోలీసులు అరెస్ట్ చేయడంతో, చందానగర్ పోలీసులు పీటీ వారెంట్ల ద్వారా కస్టడీలోకి తీసుకున్నారు.విచారణలో చోరీ సొత్తును మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లా కథా గ్రామంలో దాచినట్లు వెల్లడించారు. దీంతో సెప్టెంబర్ 13న అక్కడ సోదాలు నిర్వహించి 59.220 గ్రాముల కరిగించిన బంగారు బార్, సుమారు 2 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. మరో కిలో వెండిని విక్రయించినట్లు నిందితులు వెల్లడించగా, దానిని కొనుగోలు చేసిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.నిందితులను సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఏసిపి ఆర్‌సీ పురం డివిజన్ చ.వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు ఎ. శ్రీధర్ కుమార్, కె. ప్రదీప్ కుమార్, డిటెక్టివ్ క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ బృందాలు దర్యాప్తు చేపట్టాయి.ద

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని చన్వల్లి ఇక్కారెడ్డిగూడ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 18వ తేదీన సర్పంచులకు వృత్తి శిక్షణ సామర్థ్యం పై సమావేశం..

శంకర్ పల్లి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 18వ తేదీన, మధ్యాహ్నం 2:00 గంటలకు మండల స్థాయి సమీక్ష, సామర్థ్య వృత్తి శిక్షణ అనే అంశంపై మండల సర్పంచులకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి సర్పంచులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో ప్రకటనలో కోరారు.

# శంకర్‌పల్లిలో సౌత్ ఇండియన్ అమ్యూస్ మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి )** శంకర్‌పల్లి పట్టణ పరిధిలో హైదరాబాద్ రోడ్డులో సౌత్ ఇండియన్ అమ్యూస్ మెంట్ పార్క్ అండ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టౌన్ లో మొదటిసారిగా ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం యాజమాన్యం మాట్లాడుతూ అద్భుతమైన రైడ్స్, వినోదాత్మక గేమ్స్, ఫుడ్ కోర్ట్, షాపింగ్, ఎంటర్టైన్మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఎంట్రీ టికెట్ ధర రూ.30 ఉందని, సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 4:00 నుంచి రాత్రి 10:30 వరకు ఉంటుంది. వీకెండ్స్ లో అయితే సాయంత్రం 4:00 గంటల నుంచి రాత్రి 11 వరకు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఎస్సై దేవేందర్, కౌన్సిలర్ ఫైముదా బేగం సమీ, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య గణేష్ పూజలు.. సీఐ ప్రశాంత్‌కు లంబోదర సేన సత్కారం



**అల్వాల్, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి)** అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో లంబోదర సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా రెండో రోజు గణేష్ పూజా కార్యక్రమం మంగళవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగింది. రాత్రి 8 గంటల నుంచి 9:30 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్వాల్ సీఐ ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లంబోదర సేన సభ్యులు సీఐ ప్రశాంత్‌ను ఘనంగా సత్కరించారు. సమాజ భద్రత, ప్రజా సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సీఐ ప్రశాంత్ సేవలను లంబోదర సేన సభ్యులు అభినందించారు. వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, భక్తి వాతావరణంలో కొనసాగడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జి. హరి ప్రకాశ్, మల్లారెడ్డి, బొమ్మరాజు, ఉదయ్ కుమార్, వివేకానంద, రిత్విక్, దేవదత్, సాయి తేజ, సునీష్‌తో పాటు లంబోదర సేన సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# నేడు మహాశక్తి పీఠంలో ఘనంగా యజ్ఞ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. యజ్ఞ కార్యక్రమాలు



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 16.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి భవానీనగర్‌లోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం మఠంలో శ్రీ మహాశక్తి పీఠం ఆధ్వర్యంలో గురువారం యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.యజ్ఞ మహోత్సవంలో భాగంగా ఉదయం 7 గంటలకు రక్షా గణపతి పూజ, 9.15 గంటలకు మహాగణపతి పూజ, 10 గంటలకు ధ్వజారోహణం, 11.15 గంటలకు దుర్గాదేవి పూజ నిర్వహించనున్నారు.అనంతరం 11.30 గంటలకు భక్తులకు ప్రసాద పంపిణీ, మధ్యాహ్నం 1 గంటకు మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గానికి తుంగతుర్తి రవి శుభాకాంక్షలు



**ఉప్పల్,సెప్టెంబర్16, ప్రజా జ్యోతి :** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించిన జిల్లా డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ కి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు యాసారం మహేష్, పాషం రాజు, యాసారం నాగేష్, ప్రధాన కార్యదర్శులు బోడిగే కృష్ణ గౌడ్, ముదిగొండ రమేష్, సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి,కార్యదర్శులు రమణ రెడ్డి,కాటేపాక కుమార్, సింగం లక్ష్మణ్, అధికార ప్రతినిధి కె. వెంకటేష్ గౌడ్, కోశాధికారి దుబ్బాక శ్రావణ్ గౌడ్,కార్యవర్గ సభ్యులు దేవ్‌సింగ్ నాయక్, మహేశ్వరప్ప,విట్టల్,అడాల అమర్ నాథ్ ,సతీష్,ఎస్. సుధాకర్ లకు తుంగతుర్తి రవి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి,మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు,మహిళా అధ్యక్షురాలు యన్, యన్ దుర్గా,మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్ ఫేజ్-1 తాగునీటి సమస్య పరిష్కరించాలి

జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్: పద్మనగర్ ఫేజ్-1 కాలనీ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ (ఐఏఎస్)ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో మంచినీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నూతనంగా ఏర్పాటు చేయాల్సిన పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి అధికారిని కోరారు.ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు

# వరద నివారణ భూగర్భ జలాల రీచార్జ్‌కు ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై సీఎంసీ దృష్టి

**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన ఐఏఎస్**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వరద నివారణ,భూగర్భ జలాల రీచార్జ్‌కు సంబంధించిన అంశాలపై కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమక్షంలో డా. భీమప్రాజా,శక్తివేల్తో సమావేశం ప్రజెంటేషన్ నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 637.19 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో సీఎంసీ పరిధిలోని 56 ప్రాంతాల్లో సుమారు 1--2 గంటల పాటు నీటిముంపు/వాటర్‌లాగింగ్ ఏర్పడినట్లు గుర్తించారు.దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రజల సాధారణ రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.సీఎంసీ పరిధిలో వేగవంతమైన పట్టణీకరణ కారణంగా పేవ్డ్ ప్రాంతాలు గణనీయంగా పెరగడంతో వర్షపు నీరు భూమిలోకి శోషించబడటం, ఇంకిపోవడం తగ్గింది. ఫలితంగా నీటిముంపు సమస్యలు ఏర్పడటంతో వివిధ వర్గాల నుంచి సీఎంసీకి పలు ఫిర్యాదులు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో వర్షపు నీటిని సేకరించడం,నిల్వ చేయడం,భూగర్భ జలాలను రీచార్జ్ చేయడం ద్వారా నీటిముంపును తగ్గించే ప్రకృతి ఆధారిత పరిష్కారాలను సీఎంసీ పరిశీలిస్తోంది.ఈ క్రమంలో దేశంలోని పలు నగరాల్లో అమలు చేస్తున్న పరిష్కారాలను కమిషనర్, సీఎంసీ పరిశీలించారు. తమిళనాడులోని కోయంబత్తూరు మున్సిపల్ కార్పొరేషన్లో అమలు చేస్తున్న స్మార్ట్ అర్బన్ డీసెంట్రలైజ్డ్ స్టార్మ్ వాటర్ సొల్యూషన్స్, మాడ్యులర్ ఎకో బ్లాక్ స్పాంజ్ విధానాలపై ప్రజెంటేషన్‌లో వివరించారు.ఈ విధానాల ద్వారా వర్షాకాలంలో ఏర్పడే వర్షపు నీటి ప్రవాహాన్ని సేకరించి,భూగర్భ జలాల రీచార్జ్‌ను పెంచడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో నీటిముంపును తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజెంటేషన్ అనంతరం,సైబరాబాద్‌లో నీటిముంపు సమస్య ఉన్న ప్రాంతాల్లో ఇటువంటి పరిష్కారాలను దశలవారీగా అమలు చేసే సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కమిషనర్, సీఎంసీ సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షపు నీటి సమర్థవంతమైన నిర్వహణతో పాటు భూగర్భ జలాల రీచార్జ్‌ను ప్రోత్సహించేలా సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యం.

# డ్రగ్స్ రహిత సమాజమే 'సహచరి' లక్ష్యం

**వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశిరెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 16 ( ప్రజాజ్యోతి):** యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడటంతోపాటు, డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే 'సహచరి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వనస్థలిపురం ఏసీపీ పల్లె,కాశిరెడ్డి అన్నారు. గణేశ్ సురక్ష సంకల్ప్--2026లో భాగంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బడుగుల సుమతి (ఐపీఎస్) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సహచరి' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద యువత, కాలనీ వాసులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ కాశిరెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, యువజన సంఘాలు, పోలీసులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడటం వల్ల విద్య, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడంతోపాటు యువత భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కేవలం పోలీసుల చర్యలే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల వైపు ప్రోత్సహించాలని కోరారు. 'సహచరి' కార్యక్రమం ద్వారా యువతతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బిక్షపతిరావు, వనస్థలిపురం సీఐ రవిబాబు, ఎస్ఐ గౌతమ్, సహచరి కోఆర్డినేటర్లు మమత, సునీత, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**జిహెచ్ఎంసి 53.56 డివిజన్ ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన తిరంగా ర్యాలీ**

**భారీ త్రివర్ణ పతాకంతో జాతీయ రహదారిపై కదం తొక్కిన విద్యార్థులు, బీజేపీ శ్రేణులు**





**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తుర్కయాంజల్‌లో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జిహెచ్ఎంసి 53,56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై దేశభక్తి నినాదాలతో హోరెత్తింది.భారీ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు చేతబూని, జాతీయ రహదారిపై జాతీయ జెండాలను రెపరెపలాడిస్తూ, దేశభక్తి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా కదిలిన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జాతీయ రహదారి అంతా దేశభక్తి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన సెప్టెంబర్ 17 చారిత్రకమైన రోజని పేర్కొన్నారు. ఈ చారిత్రక దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సెప్టెంబర్ 17న జాతీయ పతాకాన్ని అధికారికంగా ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ప్రభుత్వం అధికారిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాషా,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నారాయణ యాదవ్, నాయకులు బోసుపల్లి ప్రతాప్, నోముల దయానంద్, కొత్త రాంరెడ్డి, బచ్చిగల రమేష్, పల్సా శ్రవణ్, ఆదిభట్ల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు మహేందర్, మహిళా మోర్చా నాయకులు శ్రీదేవి, లక్ష్మి, వీణ, నోముల కార్తీక్, కొంతం బాల్‌రెడ్డి, గుండా కృష్ణ, కొలను రవీందర్‌రెడ్డి, సురేష్ నందగిరి, రాఘవేంద్రస్వామి తదితరులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 18వ తేదీన బుల్కాపురంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం..

**ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ..**

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురం గ్రామంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఈనెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఐదవ వార్డు కౌన్సిలర్ భానూరి కృష్ణ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం రాత్రి 7 గంటల నుండి నిమజ్జన కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయక కృపకు పాత్రులు కావాలని ప్రకటనలో కోరారు



# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం తల్లారం దుద్దాగు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్, ఉప సర్పంచ్ నవాజ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులందరికీ స్మార్ట్ కార్డులు అందిస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుతో ప్రభుత్వ పథకాలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌకూర్--యాప్రాల్ అభివృద్ధికి వేగం పెంచాలి

**అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశం**



**అల్వాల్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** కౌకూర్--యాప్రాల్ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి పక్కా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.కౌకూర్, యాప్రాల్ ప్రాంతాల్లో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, మౌలిక వసతులు తదితర సమస్యలపై అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు.ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఏ డి ఈ ప్రభాకర్ రెడ్డి, ఏ ఈ శ్రీనివాస్, జలమండలి డీజీమ్లు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఎం ఎం సి ఏ ఈ సత్యలక్ష్మితో పాటు బి ర్ స్ సభ్యులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లిగుండ్ల గ్రామంలో పెన్షన్ దరఖాస్తులను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో పెన్షన్ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల క్షేత్రస్థాయి వివరాలను శంకర్ పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ బుధవారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శంకర్ పల్లి మండలంలోని గ్రామాల నుండి 6 24 పెన్షన్ల కై లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అందులో భాగంగా బుధవారం 57 పెన్షన్ దారుల వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. కాంత్ రెడ్డి డిప్యూటీ సర్పంచ్ డి. రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమా పాల్గొన్నారు.

# గణనాథుడి నిమజ్జనం.. ప్రశాంతంగా జరగాలి!


**చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్**



**చేవెళ్ల, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** రానున్న గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం చేవెళ్ల గుండం(పుష్కరిణి) వద్ద ఎస్‌హెచ్‌ఓ కట్టా నరేందర్ రెడ్డి తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గుండం పరిసర ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాలు, అక్కడికి చేరుకునే ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, బారికేడింగ్ పాయింట్లను డీసీపీ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు, భక్తుల రద్దీ నియంత్రణ, పోలీసు సిబ్బంది మోహరింపు, బారికేడింగ్, విద్యుత్ వెలుగులు, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు చేవెళ్ల ఎస్‌హెచ్‌ఓ డీసీపీకి వివరించారు. నిమజ్జన నిర్వాహకులతో మాట్లాడిన డీసీపీ.. పోలీసుల మార్గదర్శకాలను పాటిస్తూ సహకరించాలని సూచించారు. భక్తులు, నిర్వాహకుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఉప్పల్, నాచారం సర్కిళ్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

## చెట్ల కొమ్మల తొలగింపు, రోడ్డు మరమ్మతులు, గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై క్షేత్రస్థాయి సమీక్ష



**ఉప్పల్,సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి :** ఉప్పల్, నాచారం సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, పారిశుధ్య ప్రజా సౌకర్యాల పనులను మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్, డీఈఈ (మెయింటెనెన్స్), డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఏఈలు, టౌన్ ప్లానింగ్, అర్బన్ బయోడైవర్సిటీ ( యూ బి డి ), రామ్‌కీ, ఈపీటీఆర్ఐ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.చెట్ల కొమ్మల తొలగింపు పనులపై ప్రత్యేక దృష్టి,తనిఖీలో భాగంగా వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ట్రీ ప్రూనింగ్ బకెట్ లాడర్ ఆపరేషన్లను కమిషనర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వినియోగం, బకెట్ లాడర్ వాహనాల అందుబాటు, పరికరాల వినియోగం, చేపడుతున్న కొమ్మల తొలగింపు పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రోడ్లపైకి విస్తరించిన చెట్ల కొమ్మల కారణంగా వాహనాల రాకపోకలకు, ట్రాఫిక్‌కు లేదా ప్రజల భద్రతకు ఇబ్బందులు కలగకుండా ప్రమాదకరంగా పెరిగిన కొమ్మలను గుర్తించి, నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధంగా మరియు సురక్షితంగా తొలగించాలని కమిషనర్ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బకెట్ లాడర్ వాహనాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, మానవ వనరులను తగిన విధంగా మోహరించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్యాచ్ వర్క్‌ను వేగవంతం చేయాలి ఉప్పల్, నాచారం, సర్కిళ్లలో జరుగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్‌ను కూడా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి, గుంతలు, దెబ్బతిన్న రోడ్డు భాగాలను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు.రోడ్లపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలను సకాలంలో గుర్తించి వెంటనే ప్యాచ్ వర్క్ చేపట్టాలని, ఇందుకోసం అందుబాటులో ఉన్న సిబ్బంది, యంత్రాలు, ఇతర వనరులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కేవలం కేటాయింపులకే పరిమితం కాకుండా, వాస్తవంగా పనులు జరుగుతున్నాయా లేదా అన్నది అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్లను సురక్షితంగా, ప్రయాణానికి అనుకూలంగా ఉంచడం ద్వారా వాహనదారులకు సాఫీ రాకపోకలు, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఉప్పల్ బేబీ పాండ్‌లో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన అనంతరం కమిషనర్ ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ బేబీ పాండ్‌ను సందర్శించి, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భం గా భక్తులు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. నిమజ్జన కార్యకలాపాలు సజావుగా కొనసాగుతున్న తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. నిమజ్జన కాలంలో ప్రజల భద్రత, భక్తుల సౌకర్యం, రాకపోకలు, క్యూల నిర్వహణ, రద్దీ నియంత్రణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మన్సూరాబాద్ బేబీ పాండ్‌లో ఏర్పాట్లపై సమీక్ష నాగోల్ సర్కిల్ పరిధిలోని మన్సూరాబాద్ బేబీ పాండ్‌ను కూడా కమిషనర్ తనిఖీ చేసి, గణేష్ నిమజ్జనానికి సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్లు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రజల భద్రతకు ఎలాంటి రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల



సిబ్బంది పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజా భద్రత, రాకపోకలు, రద్దీ నియంత్రణ, సౌకర్యాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచించారు. ఉప్పల్, నాచారం సర్కిళ్లలో సాధారణ పౌర సౌకర్యాల పనులతో పాటు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కూడా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కౌకూర్‌ను మోడల్ కౌకూర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## బస్‌స్టాప్ జంక్షన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: తుడిమెళ్ల మల్లికార్జున్



**అల్వాల్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కౌకూర్ బస్‌స్టాప్ జంక్షన్‌లోని వినాయక నిమజ్జన చెరువును తెలంగాణ మాస్ లీడర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.అనంతరం జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డీఈ పద్మలతతో కలిసి కౌకూర్ బస్‌స్టాప్ జంక్షన్‌ను ప్రధాన కూడలిగా అభివృద్ధి చేయడం, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై చర్చించారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కౌకూర్ బస్‌స్టాప్ జంక్షన్ అభివృద్ధిపై టి ఎస్ ఎస్ పి డిసిఎల్ అధికారులతో ఇప్పటికే పలుమార్లు పరిశీలనలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలను తరలించే ప్రక్రియ ప్రస్తుతం అంచనాల దశలో ఉందని, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. భారీగా పెరుగుతున్న ట్రాఫిక్, సరైన ట్రాఫిక్ నిర్వహణ లేకపోవడంతో బస్‌స్టాప్ జంక్షన్ ప్రమాదాలకు కేంద్రంగా మారిందని మల్లికార్జున్ తెలిపారు. గతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగి ప్రజలు గాయపడటంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవించిందని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ, విద్యుత్ స్తంభాల తరలింపు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, పాదచారుల భద్రతా చర్యలు, రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించడం వంటి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.జంక్షన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలను నివారించి, స్థానికులు, వాహనదారులు, విద్యార్థులకు మరింత భద్రత కల్పించవచ్చని తెలిపారు."కౌకూర్‌ను మోడల్ కౌకూర్‌గా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రజల అవసరాలే మా మొదటి ప్రాధాన్యత" అని మల్లికార్జున్ అన్నారు. 2024లో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న మైనంపల్లి హనుమంతరావు చొరవతో అల్వాల్ మున్సిపల్ పరిధిలో కౌకూర్‌లో వినాయక నిమజ్జన చెరువును ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తుచేశారు. ఆయన నాయకత్వంలో కౌకూర్ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగాయని తెలిపారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అలీ మల్లేష్, అసిఫుల్లా ఖాన్, అలీ పాండు, సయ్యద్ అస్లాం, గౌరినాథ్, గౌమారం అంజిరెడ్డి, ధర్మారావు, కృష్ణ ముదిరాజ్, వెంకటేశ్వర్లు, సత్తి రెడ్డి, చిత్ర గోకుల్, పుష్ప, వాణి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి మాజీ ఎమ్మెల్యే ఆనంద్

## ధారూర్ లో వివిధ మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి ):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ధారూర్ మండల కేంద్రంలోని వివిధ గణేష్ మండపాలను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుఖసంతోషాలతో జీవించాలని, విఘ్నేశ్వరుని కృపతో ప్రతి కుటుంబంలో సంతోషం, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినం ప్రజల్లో భక్తి, ఐక్యత, సామాజిక సౌహార్ద్రాన్ని పెంపొందిస్తుందని అన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ కుమార్ మండల నాయకులు, కార్యకర్తలు, మండల నిర్వాహకులు, పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాధికారం కోసం.. కదలిరావాలి!

## తీన్మార్ మల్లన్న పాదయాత్రను సక్సెస్ చేయాలి

## చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు కున్మర్తి అశోక్



**చేవెళ్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి చేపట్టనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు కున్మర్తి అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ, సామాజిక హక్కుల కోసం చేపడుతున్న పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి నాయకులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాధికార సాధనే లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీఆర్‌పీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అశోక్ కోరారు.

# కంది శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా మణప్పురం గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ ప్రారంభం






**ఉప్పల్,సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి :**నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన హబ్సీగూడ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి శుభాకాంక్షలు తెలిపిన కంది శ్రవణ్ రెడ్డి,కార్యక్రమంలో పాల్గొన్న హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మణప్పురం సిబ్బంది ప్రముఖ ఫైనాన్స్ సంస్థ మణప్పురం గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8 లో బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. బ్రాంచ్ మేనేజర్ కీర్తన, అసిస్టెంట్ మేనేజర్ శివ కుమార్ గారి ఆహ్వానం మేరకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన బ్రాంచ్ ని ప్రారంభించారు జ్యోతి ప్రజ్వలన అనంతరం కేక్ కట్ చేసి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, సంస్థ నిర్వాహకులు ఆయనకు తమ సంస్థ అందించే సేవలు, సేఫ్టీ లాకర్లు, క్యాబిన్ల గురించి వివరించారు. కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైనాన్స్ రంగంలో నమ్మకమైన సంస్థగా మణప్పురం గోల్డ్ లోన్ కు మంచి పేరు ఉందన్నారు. మణప్పురం సంస్థ తమ సేవలను మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. హబ్సిగూడ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, మురళీ కృష్ణ ముదిరాజ్, ధర్మా నాయక్, రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, సుమన్ నాయక్, మణప్పురం ఏరియా హెడ్ మహదేవ్, రామ్ కృష్ణ మండల్, ఎఫ్జెడ్ఎం మోహన్ రెడ్డి, ఉద్యోగులు మనోజ్, రాజేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాఘవేంద్ర నగర్ పోచమ్మ గుడి వద్ద వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు



**ఉప్పల్, సెప్టెంబర్16,ప్రజా జ్యోతి** రాఘవేంద్ర నగర్ పోచమ్మ గుడి వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్, బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీ నాయకులు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు, స్థానికులు భక్తులు పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ పరస్పర సోదరభావం, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రాంత ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సంతోషం, సమృద్ధి కలగాలని వారు కోరుకున్నారు.

# పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

'పసుపు రంగులోకి మారుతున్న పత్తి ఆకులు' కథనంపై స్పందన

రసం పీల్చే పురుగుల నివారణపై రైతులకు అవగాహన

**బషీరాబాద్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** 'పసుపు రంగులోకి మారుతున్న పత్తి ఆకులు' అనే శీర్షికతో మంగళవారం ప్రజా జ్యోతిలో ప్రచురితమైన కథనంపై బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారులు స్పందించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో పత్తి పంట పరిస్థితిపై రైతులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి అనిత, ఐజాక్ హెరాల్డ్ , నవీన్ ఏఈఓ సిబ్బందితో కలిసి బుధవారం జీవన్గి గ్రామంలో క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగులు, ట్రిప్స్ నియంత్రణ పై రైతులకు సూచనలు చేశారు.పంటలో ఆకులు పసుపు



రంగులోకి మారడానికి గల పరిస్థితులను పరిశీలించి, రైతులతో పంట పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి, వాటి నివారణ చర్యలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు.



ప్రజాజ్యోతి
16 Sep 2026 - Page 9

పసుపురంగులోకి మారుతున్న పత్తి ఆకులు

– వర్షాభావంతో ఆందోళనలో పత్తి రైతులు
– పెట్టుబడులు పెరిగినా ఆశించిన స్థాయిలో దిగుబడులు లేవంటున్న రైతులు

పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పురుగుల ఉధృతి గుర్తించినప్పుడు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ సర్పంచ్ బసప్ప, బాలప్ప స్థానిక పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

డిటెక్టివ్ సీఐ సీహెచ్. ఉపేందర్ 157 అప్పగింత

అనుమానాస్పద లింకులు, ఓటీపీలతో అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి

చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్

**మొయినాబాద్: సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల నివారణతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ మల్లికార్జున్ రెడ్డి, డిటెక్టివ్ సీఐ సీహెచ్. ఉపేందర్‌తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పద్ధతులను అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. తెలియని వ్యక్తుల



నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, పాన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా వచ్చే అనుమానాస్పద సందేశాలు, తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయంటూ చేసే పెట్టుబడి ఆఫర్లు, ఉద్యోగాల పేరుతో పంపించే లింకుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్‌ను నమ్మి వ్యక్తిగత, ఆర్థిక వివరాలను వెల్లడించవద్దన్నారు.



సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే బాధితుల సొమ్మును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిటెక్టివ్ సీఐ సీహెచ్. ఉపేందర్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు అడిగిన పలు సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు,

# యువత పోరాట ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

ఘనంగా వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

చరిత్రను వక్రీకరించేలా చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

**యాచారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సిపిఎం ఆధ్వర్యంలో మేడిపల్లిలో ఆ నాయకులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అని అన్నారు. ఈ పోరాటంలో మేడిపల్లిలో దొరల భూస్వాముల దోపిడీ దౌర్జన్యానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గ్రామంలో ఉన్న భూములు దున్నేవానికే భూములు దక్కాలని కామ్రేడ్ కృష్ణమూర్తి నాయకత్వాన జరిగిన




పోరాటంలో కామ్రేడ్ వడ్డేమోని సత్తయ్య బూరె మల్లయ్య ఆలంపల్లి ఎల్లయ్య గడ్డం మల్లయ్య గడ్డం చెన్నయ్య ఎర్రజెండా రాములు బోడ మల్లయ్య పివిష్ణుమూర్తి, కర్నాటి రంగారెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ఏ సంబంధం లేని బిజెపి పార్టీ చరిత్రను వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గ్రామంలో యువత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్యఎస్ చందు నాయక్ మండల కమిటీ సభ్యులు ముచ్చర్ల లాజర్ ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి వి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖో-ఖోలో శివారెడ్డిపేట గురుకుల విద్యార్థుల సత్తా

జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం.. జిల్లా స్థాయికి నలుగురు ఎంపిక



వికారాబాద్. సెప్టెంబర్ 16. (ప్రజా జ్యోతి )జోనల్ స్థాయి అండర్--17 ఖో-ఖో పోటీల్లో శివారెడ్డిపేట గురుకుల పాఠశాల బాలుర జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించింది. పోటీల్లో విద్యార్థులు సమన్వయంతో, క్రీడాస్ఫూర్తితో ఆడి విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బి. శ్రీశైలం 10. వ తరగతి విద్యార్థులు ఎన్. విజయ్, మహిధర్‌తో పాటు మరో విద్యార్థి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడంతో పాటు నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి. భాగ్య. రాజు. భానుప్రాణ. స్కూల్ స్టాఫ్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తున్న ఉపాధ్యాయులు, క్రీడా సిబ్బందిని అభినందించారు. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయంతో శివారెడ్డిపేట గురుకుల పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



# వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా జీవించాలని తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగద్గిరిగుట్ట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చివరి బస్‌స్టాప్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా అసోసియేషన్ కమిటీ సభ్యులు ఇక్కడ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చెంచారపు భాస్కర్ రెడ్డి, కూరపాటి శ్రీ రామరాజు, పాండాల శ్రీనివాస్ గౌడ్, జనముల జగన్మోహన్ ముదిరాజ్, రాజగిరి నరేష్ రెడ్డి, కూరపాటి కరుణాకర్ రాజు, సరస్వతి నరేందర్ రాజు, ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు పెండ్లి సతీష్ రెడ్డి, గణేష్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండదండలతోనే విగ్రహం ఏర్పాటు చేశారా?

పశు వైద్యశాల స్థలంపై స్థానికుల అభ్యంతరం.. డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**దూలపల్లి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** పశు వైద్యశాల కోసం కేటాయించిన స్థలంలో సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయడం దూలపల్లిలో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరి అండదండలు ఉన్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. బైరి భాస్కర్ గౌడ్, బైరి శివకుమార్, బైరి



సత్యనారాయణల సహకారంతోనే విగ్రహం ఏర్పాటు చేశారంటూ స్థానికులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది. దూలపల్లి సర్వే నంబర్--1లో పశు వైద్యశాల కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు కొంపల్లి డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్థలానికి సంబంధించిన ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పశు వైద్యశాల కోసం కేటాయించిన స్థలంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా? స్థల వినియోగంపై అధికారిక నిర్ణయం ఏమిటి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు.

# మొయినాబాద్ లిటిల్ స్టార్‌లో 5వ తరగతి విద్యార్థిపై చేయి చేసుకున్న ఉపాధ్యాయుడు

విద్యార్థిని కొట్టిన ఘటనపై తల్లిదండ్రులు, గ్రామస్తుల ఆందోళన

ఘటనపై విచారణ చేపట్టాలని తల్లిదండ్రుల డిమాండ్





**మొయినాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్‌లోని లిటిల్ స్టార్ హైస్కూల్‌లో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థిపై ఉపాధ్యాయుడు చేయిచేసుకున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాకేత్ అనే విద్యార్థిని పృథ్వి అనే ఉపాధ్యాయుడు కొట్టినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రుల కథనం ప్రకారం.. పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టడంతో సాకేత్ తీవ్రంగా ఇబ్బందిపడ్డాడని తెలిపారు.



విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు చేరుకుని యాజమాన్యాన్ని వివరణ కోరినట్లు పేర్కొన్నారు. అయితే తమ ఫిర్యాదుపై పాఠశాల యాజమాన్యం సంతృప్తికరంగా స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. తమకు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఘటన విషయం గ్రామంలో తెలియడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై శారీరకంగా దాడి చేయడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఘటనపై సంబంధిత విద్యాశాఖ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు,

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించిన సిపిఐ
అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలి
సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి:** సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతాంగం సాగించిన చారిత్రాత్మక పోరాటమని గుర్తు చేశారు. రైతులు, కూలీలు, పేద ప్రజలు తమ హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వంలో సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని పేర్కొన్నారు. వేలాది మంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడారని తెలిపారు. సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు ప్రభుత్వం అధికారికంగా జోహార్లు అర్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించి, పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి శివరాల సూర్యం, జిల్లా నాయకులు పోచమోని నీలమ్మ, శివరాల యాదగిరి, శివరాల లక్ష్మయ్య, ములుగు నర్సింహా, జంగిలి నర్సింహా, సీతయ్య, కట్టెల మారయ్య, బండ నర్సింహా, అశోక్, లక్మయ్య యాదగిరి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ మోటార్ వైర్ చోరీకి యత్నం..

నలుగురు పట్టివేత



**షాబాద్, సెప్టెంబర్ 16 ( ప్రజాజ్యోతి )**షాబాద్ మండలం కేంద్రంలోని సంకేపల్లిగూడ గ్రామ శివారులో బోర్ మోటార్ వైర్లను కోసి చోరీ చేసేందుకు యత్నించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు వ్యక్తులతో పాటు 16 ఏళ్ల బాలుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో బోర్ మోటార్ వైర్లను కోసి చోరీకి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను పట్టుకున్నారు.
పట్టుబడిన వారిని రామావత్ కిషన్, ఎస్లావత్ నరేష్, తేజావత్ చరణ్‌గా గుర్తించగా, మరో 16 ఏళ్ల బాలుడు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను షాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. చట్టపరమైన ప్రక్రియ అనంతరం కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు షాబాద్ పోలీసులు తెలిపారు.

# ప్రజా పాలన మున్సిపల్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరణ

మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్
మహమ్మద్ జాకీర్ అహ్మద్



**మొయినాబాద్ : సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు కమిషనర్ వెల్లడించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అజయ్ ప్రసాద్ రాజీనామాపై పాలకవర్గం తీర్మానం

డైరెక్టర్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేసినట్లు వెల్లడి
అధికారులకు నివేదిక పంపించాం: సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి



**బషీరాబాద్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని నవాంధ్గి సొసైటీ కార్యాలయంలో బుధవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ సుమారు ఆరు సంవత్సరాలుగా పాలకవర్గ సభ్యులంతా కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తూ, పరస్పర సహకారంతో సొసైటీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లామని తెలిపారు.సొసైటీ డైరెక్టర్, వైస్ చైర్మన్‌గా ఉన్న అజయ్ ప్రసాద్ తన పదవులకు రాజీనామా చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ మేరకు సొసైటీ సీఈఓ వెంకటయ్యకు రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.అజయ్ ప్రసాద్ రాజీనామా అంశంపై బుధవారం నిర్వహించిన సమావేశంలో పాలకవర్గ సభ్యులంతా చర్చించి తీర్మానం చేసినట్లు వెంకట్రాంరెడ్డి తెలిపారు. పాలకవర్గం చేసిన తీర్మానాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపిస్తున్నామని వెల్లడించారు.సొసైటీ పాలకవర్గ సభ్యులు రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌతం, గోపాల్, హనుమంత్ రెడ్డి, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన చిన్న కోల్కుంద గ్రామ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్.



**మోమిన్ పేట సెప్టెంబర్,16. (ప్రజా జ్యోతి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హన్ మాన్, యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం కు సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకం పూజలు నిర్వ హిం చడం వల్ల గ్రామంలో ప్రజలు పాడిపంటలు పండించి,సమృద్ధిగా ఉం డాలని,సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. పర్యావరణ పరిరక్షణ మట్టి వినాయకులను పూజించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, శ్రీనివాస్, సాయి తేజ, నాగచైతన్య, నరేష్, ఆకాష్, సాయినాథ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు తగిన గౌరవం ఇవ్వాలి

మండల వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ
వార్డు సభ్యుల సమస్యల పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి
గ్రామ పంచాయతీ కార్యదర్శులు వైఖరి మార్చుకోవాలి
వార్డు మెంబర్లను బెదిరించడం అహంకార పూరిత చర్య



**యాచారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కరించాలని ఎంపీడీవోకు మండల వార్డు మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో వినతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో ప్రజలచే ఎన్నుకోబడిన వార్డు మెంబర్లను గ్రామ కార్యదర్శులు చులకనగా చూస్తూ, నిర్లక్ష్యంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అభివృద్ధి వివరాలు, నిధుల ఖర్చుల లెక్కలను అడిగే సంపూర్ణ హక్కు వార్డు మెంబర్లకు ఉందని ఆయన స్పష్టం చేశారు. వార్డు సభ్యులు కూడా ప్రజాప్రతినిధులేనని అభివృద్ధి పనులు, వాటి లెక్కలు అడిగే అధికార చట్టబద్ధత వారికి ఉందన్నారు. లెక్కలు చూపించమని అడిగితే "మీకు అడిగే అర్హత లేదని గ్రామ కార్యదర్శులు వార్డు మెంబర్లను బెదిరించడం అహంకారపూరిత చర్య అన్నారు. ప్రజాధనం ఏ విధంగా ఖర్చవుతుందో తెలిపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ?గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ వైఖరిని మార్చుకుని, వార్డు మెంబర్లకు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. వినతి అందజేసిన వారిలో పలువురు వార్డు సభ్యులు మహేష్, సంజీవరెడ్డి, రామకృష్ణ, పోలే శివ, కంబాలపల్లి కుమార్, కొండ్రెడ్డి రాజు, వినోద్ తదితరులు ఉన్నారు.

# దళితుల భూములను లాక్కోవడం ఖండిస్తున్నాం

సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులు



**యాచారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** దళితుల భూముల జోలికొస్తే సహించేది లేదని పలువురు సిపిఎం నాయకులు స్పష్టం చేశారు. నానక్ నగర్ లో ఎర్ర జెండా నాయకత్వన సాధించుకున్న దళితుల భూముల్లో అక్రమంగా నిర్మాణాలను ఆపాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ.. దాదాపు 60 కుటుంబాలు పోరాటం చేసి సాధించుకున్న 3.20 గుంటల భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. భూమి సాధించిన 60 మందికి ఎలాంటి న్యాయం చేయకుండా టీజీఐఐసీకి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అండదండలతో సర్పంచ్ ఇష్టనుసారంగా మెజార్టీ దళితుల భూములను లాక్కోవడం తీవ్రమైన చర్య అని ఆరోపించారు. ఈ విషయమై న్యాయం జరిగేలా జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ను ఆశ్రయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చొరవతో సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 16 ( ప్రజాజ్యోతి):** ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలపై తాను గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వివరించగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని జీవో 118తో పాటు ఇతర ప్రజా సమస్యలను గతంలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రికి వివరించామని, దీనిపై సీఎం సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ప్రజా సమస్యల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించి పరిష్కార మార్గం చూపడం అభినందనీయమని సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎల్బీనగర్ ప్రజల ప్రయోజనాలే తనకు ప్రథమ ప్రాధాన్యమని, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను సంబంధిత ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**కుల్కచర్ల మండలం 16 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల బండవెల్లికిచర్ల గ్రామ పరిధిలో ప్రసిద్ధ శివ క్షేత్రమైనటువంటి రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు ఈరోజు నిర్వహించడం జరిగింది శ్రావణమాసం జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కోరికలను తీర్చమని హుండీలో వేయడం జరుగుతుంది దీని దేవస్థా నం అధికారులు తాళాలు తీసి కానుకలను లెక్క చేయడం జరిగింది ఇందులో భాగంగా 3 లక్షల 67 వేల 60 రూపాయలు వెలుపడ్డాయి దేవాల యం చైర్మన్ మహిపాల్ రెడ్డి కార్యనిర్వనాధికారి జి బాల నర్సయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ దేవాదాయ శాఖ వారు మరియు గ్రామ సర్పంచి సీనయ్య దేవాలయం అర్చకులు దశరథం పండు శర్మ కమిటీ సభ్యులు శ్రీ ఆంజనేయ ప్రభాకర్ లక్ష్మి చిన్న నరసింహులు శ్రీ సాంబ శివాని సేవా సమితి సభ్యులు దేవస్థానం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మహేష్ బాబుతో కొనసాగనున్న డాలర్ బిగ్‌బాస్ ప్రయాణం

**త్వరలో సరికొత్త టీవీ ప్రకటన చిత్రీకరణ ప్రారంభం**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** దేశీయ హోసియరీ రంగంలో అగ్రగామి డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దక్షిణాది మార్కెట్‌కు డాలర్ బిగ్‌బాస్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సినీ నటుడు,సూపర్ స్టార్ మహేష్ బాబుతో తమ భాగస్వామ్యాన్ని పొడిగించింది. ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ... దక్షిణాది మార్కెట్లోకి డాలర్ ఉత్పత్తులను 2024లో ప్రవేశపెట్టామని,మా ఉత్పత్తులకు విశేష ఆదరణ లభించిందని తెలిపారు.డాలర్ బిగ్‌బాస్ బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఏర్పడిన అనుబంధం మా బ్రాండ్‌కు ఎంతో ఉపయోగపడిందన్నారు.అందుకే ఆయనతో ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామన్నారు. త్వరలోనే ఆయనతో కూడిన సరికొత్త వాణిజ్య ప్రకటనను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు.దక్షిణాది మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్న ఈ సరికొత్త టెలివిజన్ ప్రకటనలో మహేష్ బాబు డైనమిక్ లుక్‌లో కనిపించనున్నారన్నారు.అన్ని వేళలా,అన్ని వాతావరణ పరిస్థితుల్లో ధృడత్వం,నమ్మకం, స్టైల్ అందించే బ్రాండ్ తత్వాన్ని ఈ ప్రకటన ప్రతిబింబించనుందని పేర్కొన్నారు.డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గురించి డాలర్ ఒక సాధారణ హోసియరీ బ్రాండ్‌గా ప్రస్థానం ప్రారంభించింది.నేడు ఇన్నర్‌వేర్ విభాగంలో అగ్రగామిగా ఎదిగింది.భారతదేశంలో ప్రముఖ హోసియరీ, దుస్తుల తయారీ దిగ్గజాలలో ఒకటిగా నిలిచింది. ప్రాథమిక లోదుస్తుల నుంచి ఔటర్‌వేర్ వరకు అన్ని రకాల దుస్తులను అందిస్తుంది.ఈ విజయ ప్రస్థానం వెనుక అంకితభావం, తెగువతో పాటు ఎదురీదే ఆత్మవిశ్వాసం దాగి ఉన్నాయి. మారుతున్న పోకడలు,వినియోగదారుల సంతృప్తే పరమావధిగా నిరంతరం పని చేస్తుంది. అధునాతన ఉత్పత్తుల ద్వారా ధర, నాణ్యత, ఉత్పాదకతల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సాధించడంపై దృష్టి సారించింది. ప్రతీదీ ఎప్పటికప్పుడు సరికొత్త ఫ్యాషన్‌కు అనుగుణంగా ఉంటుంది. నాణ్యత,సరసమైన ధరలకు మారుపేరుగా నిలిచిన డాలర్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో తనదైన ముద్ర వేసింది. దేశవ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్ కలిగి ఉంది. గత కొన్నేళ్లుగా యుఏఈ,ఒమన్,జోర్డాన్, ఖతార్, కువైట్,బహ్రెయిన్,యెమెన్, ఇరాక్,నేపాల్, సూడాన్ వంటి విదేశీ మార్కెట్లలోనూ పట్టు సాధించింది.కొన్నేళ్ల క్రితమే ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో నమోదైంది. ఆర్గనైజ్డ్ ఇన్నర్‌వేర్ మార్కెట్లో దాదాపు 15 శాతం వాటాను కలిగి ఉన్న డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దేశంలోనే పూర్తిస్థాయి ఇంటిగ్రేటెడ్ తయారీ కేంద్రాన్ని కలిగిన మొదటి ఇన్నర్‌వేర్ సంస్థగా గుర్తింపు పొందింది.



Dollar BigBoss Extends Association with Superstar Mahesh Babu for the South Indian Market

# 22 ఏ పై తగిన చర్యలు తీసుకోవాలి అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వినతి

**టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక సమస్యగా పరిణమిస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకి సమస్యగా ఉన్న 22 ఏ పై తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ వ్యక్తులు, భూస్వాములకి మేలు చేకూర్చే విధంగా తయారైన ఈ సమస్యపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదనంతరం కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... మేము 22ఏ కి మేము వ్యతిరేకులం కాము.కానీ 22 ఏ లో పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలను ఇరికిస్తే ఊరుకునే సమస్యనే లేదు.దుర్మార్గంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వారి 10 సంవత్సరాల కాలంలో 22ఏ ను తొలగిస్తూ వేల ఎకరాల భూములను బిఆర్ ఎస్ వారి కుటుంబ సభ్యులకు దారా దత్తం చేసారు.అంతేకాదు దేవుడి భూములను బకాసురుల వలె మింగేశారు.వాటిపై చర్యలు తీసుకుంటే పరవాలేదు కానీ చిన్న చిన్న కాలనీలు ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న కాలనీల జోలికొస్తే, వ్యవసాయదారుల భూముల జోలికొస్తే ఊరుకునే ప్రశ్న లేదని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మేడం రామేశ్వరరావు, సుభాషిణి ఎమ్, రమేష్ బాబు, సవీందర్, కత్తి తమోదనరావు, కొత్త నరసింహ గౌడ్, శ్రవణ్, అప్పలనాయుడు ఎమ్,జయశ్రీ,జయమ్మ, సాంబశివరావు,రఘు రాజ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ఆగిశెట్టి బాలరాజు,కొండల్ రెడ్డి, మహమ్మద్ ఆజాం, నాగేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ ఎల్‌ఆర్‌ఎస్ పత్రాలు సమర్పించి భవన నిర్మాణ అనుమతి పొందినట్లు ఆరోపణలు

**అనుమతి రద్దు పోలీసులకు ఫిర్యాదు**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుట్టల బేగంపేట్ గ్రామం, సర్వే నంబర్ 32లోని ప్లాట్ నంబర్ 55కు సంబంధించి నకిలీ ఎల్‌ఆర్‌ఎస్ పత్రాలు సమర్పించి భవన నిర్మాణ అనుమతి పొందినట్లు ఆరోపణలు రావడంతో మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి జోన్, మాదాపూర్ సర్కిల్-50 డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదులో,ప్లాట్ నంబర్ 55కు ఫిర్యాదుదారుడి సోదరుడు అసలు యజమాని అని పేర్కొన్నారు. అయితే షేక్ మస్తాన్ అనే వ్యక్తి సంబంధిత స్థలానికి చెందని పత్రాలను సమర్పించి, అవసరమైన యూఎల్‌సీ క్లియరెన్స్ సర్టిఫికెట్ లేకుండానే టీజీ-బీపాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతి పొందినట్లు ఆరోపించారు.అధికారుల పరిశీలనలో,భవన నిర్మాణ అనుమతి కోసం సమర్పించిన ఎల్‌ఆర్‌ఎస్ పత్రాలు ఇతర వ్యక్తుల పేర్లతో జారీ అయినట్లు, అలాగే అవసరమైన యూఎల్‌సీ క్లియరెన్స్ సర్టిఫికెట్‌కు బదులుగా కేవలం యూఎల్‌సీ అక్నాలెడ్జ్‌మెంట్ మాత్రమే సమర్పించినట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో సంబంధిత భవన నిర్మాణ అనుమతిని మున్సిపల్ అధికారులు రద్దు చేశారు.అనుమతి రద్దు చేసినప్పటికీ, సంబంధిత స్థలంలో నిర్మాణ పనులు కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.నకిలీ లేదా అసలుకాని ఎల్‌ఆర్‌ఎస్ పత్రాలను సమర్పించడం,అవసరమైన యూఎల్‌సీ క్లియరెన్స్ సర్టిఫికెట్ లేకుండా భవన నిర్మాణ అనుమతి పొందడం,వాస్తవాలను దాచిపెట్టి అనుమతి పొందడం,అలాగే అనుమతి రద్దు అనంతరం నిర్మాణ పనులు కొనసాగించేందుకు ప్రయత్నించడం వంటి ఆరోపణలపై సిఎంసి సర్కిల్-50 డిప్యూటీ కమిషనర్ ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తులో భాగంగా సంబంధిత పత్రాలు, ఎల్‌ఆర్‌ఎస్ మరియు యూఎల్‌సీ రికార్డులు, భవన నిర్మాణ అనుమతికి సమర్పించిన డాక్యుమెంట్లు మరియు నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి,వాస్తవాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

# పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కిరణ్ కుమార్ ఎన్నిక**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కిరణ్ కుమార్ సంగం నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి గారు బుధవారం కిరణ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కిరణ్ కుమార్ కు సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

**నూతన బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ**

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డికి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కస్తూరి నరేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కస్తూరి నరేందర్, నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తాజ్ భాయ్, మాజీ మైనారిటీ అధ్యక్షులు షేక్ హాజీ, సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, ప్రవీణ్, విఠల్ రెడ్డి, అఖిల్, రమేష్, ప్రవీణ్ సంగం, మారుతి, నరేందర్ , కార్తిక్ , మణికొండ మహిళా అధ్యక్షురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.





# వెంకట్ రెడ్డి నగర్ లో గణేష్ సురక్ష - సంకల్పం 2026



**ఉప్పల్, సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి:** వెంకట్ రెడ్డి నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ఆకారపు అరుణ్ పటేల్ టీం ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ వారి "గణేష్ సురక్ష సంకల్ప్ - 2026" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ,సి ఐ, ఎస్ ఐ,ఈగిల్ టీమ్ (ఈగల్ టీం ) సభ్యులు హాజరై ప్రజలకు భద్రతపై విలువైన సూచనలు మరియు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అవగాహన పరిచిన ముఖ్యమైన విషయాలు:మాదక ద్రవ్యాల నిర్మూలన: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం మహిళల భద్రత: మహిళల రక్షణకు ప్రాధాన్యతనిద్దాం.సైబర్ నేరాలు: ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉందాం.ట్రాఫిక్ భద్రత: హెల్మెట్,ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.ఆహార భద్రత: పరిశుభ్రమైన ఆహారాన్ని భుజిద్దాం.కార్యక్రమాన్ని ముందంజలో ఉండి నడిపించిన అరుణ్ పటేల్ సమాజ రక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుండే ఏసీపీ కి ఈగిల్ టీమ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు!

# జన్మదిన వేడుకల వేళ పాఠశాలకు చేయూత

**బాలికల ప్రాథమిక పాఠశాలకు బీరువాలు, ఇతర సామగ్రి అందజేత**



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):**జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో జరుపుకున్నారు జూకన్నగారి గోపాల్‌రెడ్డి--సుశీలమ్మ దంపతులు. వారి మనుమడు గీత్ శ్రీనందన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్ల బాలికల ప్రాథమిక పాఠశాలకు బీరువాలతో పాటు అవసరమైన ఇతర సామగ్రిని అందజేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు అనసూయ పాఠశాల అవసరాలను వివరించడంతో వారి కోరిక మేరకు సామగ్రిని సమకూర్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు సరిత, లక్ష్మి, వాణి, అనిత, స్వాతి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వినాయకుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల రెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. వినాయకుడి కృపాకటాక్షాలు చేవెళ్ల ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆలయ కోనేరుకు ఎస్‌వీ అసోసియేషన్ చేయూత

**చెత్తాచెదారం పడకుండా గ్రిల్స్ ఏర్పాటు.. ఎమ్మార్పీఎస్ కృతజ్ఞతలు**



**చేవెళ్ల, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** తంగడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని కోనేరుకు ఎస్‌వీ గ్రూప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్షణ కల్పించారు. కోనేరులో చెత్తాచెదారం పడకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయించారు. ఎస్‌వీ గ్రూప్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్క సాయికుమార్‌గౌడ్, వినాయక కమిటీ సభ్యుల సహకారంతో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎర్ర రాజు మాదిగ మాట్లాడుతూ.. ఆలయ కోనేరును పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకొచ్చి గ్రిల్స్ ఏర్పాటు చేయించిన నక్క సాయికుమార్‌గౌడ్‌కు, ఎస్‌వీ వినాయక కమిటీ సభ్యులకు ఎమ్మార్పీఎస్ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కోరుకున్నారు.

# మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దిలీప్

పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు




**మొయినాబాద్ : సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రెడ్డిని యెన్కెపల్లి వార్డుకు చెందిన దిలీప్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు సంబంధించిన సమస్యను పరిష్కరించి, పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసినందుకు సీఐ మల్లికార్జున రెడ్డికి దిలీప్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.
దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు రెండు నెలల క్రితం తన సెల్‌ఫోన్ పోయిందని, దీనిపై పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్‌ను గుర్తించే ప్రయత్నాలు చేపట్టారు. పోలీసుల కృషితో ఫోన్‌ను గుర్తించి తిరిగి తనకు అప్పగించారని దిలీప్ పేర్కొన్నారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి తన చేతికి అందించినందుకు మొయినాబాద్ పోలీసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురైనప్పుడు పోలీసులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.
ప్రజలు తమ విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా వస్తువు పోయినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా దిలీప్ సీఐ మల్లికార్జున రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు,

# రూ 9 లక్షల గంజాయి పట్టివేత...

**ఇద్దరు వ్యక్తుల ను అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు**

**అస్సాం టు హైదరాబాద్ గంజాయి రవాణా.**

**నిన్న మొన్నటి వరకు ఓయూ రూమ్స్ అంటే అని అందరికీ తెలిసిన విషయం మే.**

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):ఓయూ రూములు గంజాయి అమ్మకాలకు కూడా అడ్డగా మారుతుంది అనే సమాచారం తొలిసారి వెలుగులోకి వచ్చింది.కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఓయూ అని హైలెట్స్ అనే హోటల్లో ఓయూ రూమ్స్ లో గంజాయి అమ్మకాలు సాగిస్తూ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీంకు ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు.
వారి వద్ద రూ. 17.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో అస్సాం కు చెందిన ధీరస్దాస్ (39), రబాలి అలీ (25) అనే ఇద్దరిని ఎక్సైజ్ స్టేట్ టాస్కోర్స్ టీం సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి ఈ ఆపరేషన్ లో 17 కేజీల గంజాయి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.ధీరజ్ దాస్ రబాలి అలీ అనే ఇద్దరు వ్యక్తులు అస్సాం చెందినవారు వీరు గత కొంతకాలంగా హైదరాబాదులో సెక్యూట్ గాడ్స్ గా పని చేశారు.ఆ సెక్యూరిటీ గాడ్స్ జీతం సరి సరిపోకపోవడంతో గంజాయి అమ్మకాలు చేపట్టాలని రంగాల్లోకి దిగారు.సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు మానివేసి అస్సాం నుంచి గంజాయిని తీసుకువచ్చి హైదరాబాదులో ఓయూ హోటల్లో చిన్న చిన్న పాకెట్లుగా చేసి అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఎక్సైజ్ విచారణలో వెల్లడయింది.నిందితులను గంజాయిని కొండాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.గంజాయిని పట్టుకున్న టీంను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, జాయింట్ కమిషనర్ అండ్ ఫోర్స్ మెంట్ అంజన్ రావు,డిఎస్పి తులా శ్రీనివాసరావు లు అభినందించారు.




# నాగోల్ నయీమ్ హత్య కేసు ను 24 గంటల్లో చేదించిన పోలీసులు

**పాత స్నేహం, కొత్త కక్షలు హత్యకు కుట్ర**

**ఖమ్మంలో మర్డర్ ప్లాన్.. హైదరాబాద్‌లో అమలు**

**8 మంది అరెస్ట్.. 4 గురి కోసం గాలింపు**

**ఆయుధాలు.. వాహనాలు స్వాధీనం**





**హైదరాబాద్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి ) :**నాగోల్‌లో సంచలనం సృష్టించిన ఎండీ నయీమ్ హత్య కేసును ఎస్ఓటీ ఎల్‌బీనగర్ జోన్, నాగోల్ పోలీసులు ఛేదించారు.హత్య జరిగిన 24 గంటల్లోనే ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నలుగురు పరారీలో ఉండగా వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. సెప్టెంబర్ 14న బండ్లగూడలోని సుప్రీమ్ వైన్స్ వద్ద నయీమ్‌పై నిందితులు ప్రాణాంతక ఆయుధాలతో దాడి చేసి హతమార్చారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం నయీమ్ కళ్లలో కారం పొడి చల్లి వెంబడించారు. అనంతరం వేట కొడవలితో తల, కుడి చేతిపై దాడి చేశారు. ఆ తర్వాత అక్కడే ఉన్న ఇనుప పెనంతో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలై నయీమ్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.

**పాత స్నేహం, కొత్త కక్షలు హత్యకు కుట్ర**

పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నయీమ్, సయ్యద్ రబ్బానీ, కనకం ఉమా మహేష్‌లు 2024లో సోమాజిగూడలో జరిగిన ఓ రియల్ ఎస్టేట్ కార్యక్రమంలో పరిచయమైనట్లు పోలీసులు తెలిపారు.
తర్వాత ముగ్గురూ కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి ఉప్పల్, వనస్థలిపురం, హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మూడు నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లినట్లు వెల్లడించారు.
అయితే ఇటీవల నయీమ్‌తో విభేదాలు, బెదిరింపులు ఏర్పడటంతో కనకం ఉమా మహేష్, సయ్యద్ రబ్బానీ, ఒట్ల దినకర్‌లు నయీమ్‌ను హతమార్చేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు.జైలు స్నేహితుడితో కలిసి మర్డర్ ప్లాన్
ఈ కుట్రలో భాగంగా సయ్యద్ రబ్బానీ తన మాజీ జైలు సహచరుడు రసుమల్ల సాకేత్‌ను సంప్రదించినట్లు పోలీసులు తెలిపారు. సాకేత్ ద్వారా వొల్లిపొల్ల మహేష్, అతడి సహచరులు ఈ పథకంలోకి వచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**ఖమ్మంలో మర్డర్ ప్లాన్.. హైదరాబాద్‌లో అమలు**

సెప్టెంబర్ 13న నిందితులు ఖమ్మంలో సమావేశమయ్యారు. అక్కడ రాత్రి బస చేసి నయీమ్ హత్యకు సంబంధించిన పథకాన్ని చర్చించినట్లు పోలీసులు తెలిపారు. ఎనిమిదో నిందితుడు మహ్మద్ బద్రుల్లా హుస్సేన్ అలియాస్ బద్రి వారికి ఆశ్రయం కల్పించినట్లు వెల్లడించారు.
ఆ తర్వాత సెప్టెంబర్ 14న నిందితులు హైదరాబాద్‌కు తిరిగి వచ్చి.. నయీమ్ కదలికలపై సమాచారం సేకరించి బండ్లగూడలోని సుప్రీమ్ వైన్స్ వద్ద పథకాన్ని అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**8 మంది అరెస్ట్.. 4 గురి కోసం గాలింపు**

ఈ కేసులో సయ్యద్ రబ్బానీ, ఒట్ల దినకర్, వొల్లిపొల్ల మహేష్, రసుమల్ల సాకేత్, అలకుంట వెంకట్, కొడిగంటి రాఘవేందర్ అలియాస్ రఘు, వల్లపుదాసు చరణ్ గౌడ్, మహ్మద్ బద్రుల్లా హుస్సేన్ అలియాస్ బద్రిలను పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు కనకం ఉమా మహేష్, మహ్మద్ ఇస్మాయిల్ జబీ, భోలే, కార్తీక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

**ఆయుధాలు.. వాహనాలు స్వాధీనం**

హత్యకు ఉపయోగించినట్లు పేర్కొన్న వేట కొడవలి, ఇనుప పెనం, అలాగే హత్యకు ఉపయోగించిన టయోటా కారు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
మృతుడు ఎండీ నయీమ్ ఇల్లందు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఎల్‌బీనగర్ డీసీపీ బి.అనురాధ ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ కే.మనోహర్, అదనపు డీసీపీ ఎండీ షాకీర్ హుస్సేన్, ఎల్‌బీనగర్ ఏసీపీ బి.రవీందర్ రెడ్డి, నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ కే.ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసును ఛేదించారు. హత్య జరిగిన 24 గంటల్లోనే ఎనిమిది మందిని అరెస్ట్ చేయడం ద్వారా నాగోల్ నయీమ్ హత్య కేసులో కీలక పురోగతి సాధించారు. పరారీలో ఉన్న మరో నలుగురిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ కమిషనర్ సుమతి తెలిపారు.

# రాపోలు జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీమ్




మహిళలు, బాలల భద్రతపై చట్టాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై సూచనలు

**పరిగి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి మండలంలోని రాపోలు జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పరిగి సబ్‌డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
మహిళలు, బాలల భద్రతే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలపై, బాలలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం తదితర అంశాలపై వివరించారు.
అలాగే అత్యవసర సేవల కోసం 100 డయల్, షీ టీమ్ సహాయ నంబర్ 181, చైల్డ్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం 1908 హెల్ప్‌లైన్‌ల గురించి అవగాహన కల్పించారు. గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ట్రాఫిక్ నిబంధనలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జెండర్ సమానత్వం, జెండర్ సెన్సిటివిటీ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీమ్ సభ్యులు సావిత్రి, శోభ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రతిభను వెలికితీసేందుకే పద్యాల తోరణ పోటీలు

ఎంఈఓ పాండురంగారెడ్డి

జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సౌజన్యంతో పద్యాల పోటీలు

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు



**యాచారం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** మండల స్థాయి పద్యాల తోరణం పోటీల్లో పద్య పఠన నైపుణ్యాలలో విద్యార్థులు అద్భుతంగా తమ ప్రతిభను ప్రదర్శించారని ఎంఈఓ పాండురంగారెడ్డి అన్నారు. యాచారం జెడ్పీ హైస్కూల్లో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సౌజన్యంతో భాషోపాధ్యాయులు లక్ష్మయ్య, వెంకటేశం సమన్వయంతో నిర్వహించిన పద్యాల తోరణం పోటీల్లో 7 జెడ్పి హైస్కూల్ల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఈ పోటీల నిర్వహణతో విద్యార్థులు సమాజంలోని నైతిక విలువల్ని పెంపొందింపజేసే శతక ఇతర పద్యాల ఆవశ్యకతను తెలుసుకుంటారని తెలిపారు. పద్యాల తోరణ వేదిక ద్వారా తెలుగు భాష ప్రాముఖ్యత, వైభవాన్ని తెలిపేలా ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కేవలం ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థుల ప్రతిభ ను వెలికితీయడం, పద్యాల పట్ల ఆసక్తిని పెంపోందింపజేయడం ప్రధాన ఉద్దేశమన్నారు. మండలం నుండి 10 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీకి అర్హత సాధించారని చెప్పారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆయా పాఠశాలల విద్యార్థులకు బహుమతుల్ని ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, పలువురు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ కంటెస్టెంట్ కార్పొరేటర్ నేర్ధం ఈశ్వరమ్మ గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

స్థానికులతో కలసి పూజలో పాల్గొన్న నేర్ధం కుటుంబశీ



**ఉప్పల్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి :**నేర్ధం కుటుంబ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేర్ధం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఆ భగవంతుడు అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని కోరారు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు భోజనం, తాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేశారు.అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమంలో నిర్వాహకులు, సేవా కార్యకర్తలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరు?

ఎమ్మెల్యే చూపు ఎవరి వైపు..? ఎస్సీ రిజర్వేషన్‌తోనే సమస్యా..?

చైర్మన్ ఎంపిక ఇంకా ఎప్పుడు..? గ్రూపు తగాదాల వల్ల ఆలస్యమా..?




**బషీరాబాద్, సెప్టెంబర్ 16ప్రజా జ్యోతి:** బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఎవరు..? చైర్మన్ ఎంపిక ఎప్పుడు జరుగుతుంది..? అనే అంశంపై మండల ప్రజల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చినట్లు పత్రికల్లో ప్రచురితం కావడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.ఇతర మండలాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ల ఎంపిక పూర్తవుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో బషీరాబాద్ మార్కెట్ కమిటీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్‌గా ఎవరి పేరును ఖరారు చేస్తారు..? ఎమ్మెల్యే చూపు ఎవరి వైపు ఉంది..? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.ఎస్సీ రిజర్వేషన్ రావడమే చైర్మన్ ఎంపిక ఆలస్యానికి కారణమా..? స్థానికంగా ఉన్న రాజకీయ గ్రూపుల మధ్య విభేదాల ప్రభావంతోనే నిర్ణయం ఆలస్యం అవుతోందా..? లేక రిజర్వేషన్‌లో ఏమైనా మార్పు చేసే అవకాశం ఉందా..? అనే సందేహాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.అయితే గ్రూపు తగాదాల కారణంగానే ఆలస్యం జరుగుతోందని, లేదా ఎస్సీ రిజర్వేషన్ మారబోతుందని ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. చైర్మన్ ఎంపికపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపికకు సంబంధించి అధికారిక ప్రకటన ఎప్పుడు వెలువడుతుంది, ఎస్సీ రిజర్వేషన్ కొనసాగుతుందా, మార్పు ఉంటుందా అన్నది వేచి చూడాల్సిందే.